తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 ఏళ్ళ ప్రస్థానం
వార్షికోత్సవం
1996 - 2026

## నేడు పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ నిధులు జమ

### పిఎం కిసాన్ కింద రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ కింద రూ.4 వేలు
### - జిల్లా రైతులకు రూ.115.81 కోట్లు లబ్ధి

చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:
పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ 3వ విడత నిధులు రైతుల బ్యాకుం ఖాతాల్లో శుక్రవారం జమ కానున్నాయి. ఈ మేరకు పిఎం కిసాన్ పథకం కింద రూ.2 వేల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వ పథకమైన అన్నదాత సుఖీభవ కింద రూ.4 వేలు ప్రతి రైతు బ్యాంకు ఖాతాకు జమ కానున్నాయి. ఈ కార్యక్రమంను ప్రధాని నరేంద్రమోడి శుక్రవారం అస్సాం రాష్ట్రం గౌహతి నుండి రాష్ట్రంలోని కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగే కార్యక్రమంలో సిఎం నారా చంద్రబాబునాయుడు పాల్గొని రైతులకు నిధులు విడుదల చేయనున్నారు. జిల్లాలో పిఎం కిసాన్ కింద ప్రతి రైతుకు రూ.2 వేలు చెప్పున 33.51 కోట్ల రూపాయలు విడుదల కానున్నాయి. అలాగే అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేలు చొప్పున 2,05,753 మంది రైతులకు 82.30 కోట్ల రూపాయలు జమచేయనుంది. ఈ మేరకు జిల్లాలోని రైతులకు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.115.81 కోట్లు లబ్ధి కలుగనుంది.

## పంచగవ్య ఉత్పత్తుల పంపిణీపై ప్రత్యేక దృష్టి

### -జెఈఓ డాక్టర్ శరత్

తిరుపతి, మార్చి 12 ప్రభాతవార్త:



పంచగవ్య ఉత్పత్తులను మరింతగా పెంచి, భక్తులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నామని టిటిడి జెఈఓ (వైద్యం, విద్య) డాక్టర్ ఎ.శరత్ తెలిపారు. అలిపిరి సమీపంలోని నమామిగోవింద పంచగవ్య ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజమైన విధానంలో, భక్తులకు ఉపయోగకరంగా ఉండేలా మరింత నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు.



బొక్కసం పాళెంలో కేంద్ర బృందం పరిశీలన

## జాతీయస్థాయి ఉత్తమ మహిళా గ్రామంగా

# 'బొక్కసం పాళెం'

### కేంద్ర పంచాయతీ బృందం పరిశీలన

శ్రీకాళహస్తి రూరల్,మార్చి 12 ప్రభాతవార్త
జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్‌శాఖ 40 పంచాయతీలను 'ఉత్తమ మహిళా గ్రామంగా' శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాళెం గ్రామాన్ని ఎంపిక చేసారు.ఈ మేరకు కేంద్ర బృందం గురువారం గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళ ప్రోత్సహాక స్టాల్స్‌ను బృందం పరిశీలించింది. ఇక్కడ మహిళలు వైద్యం, పౌష్టికాహారం,సమిష్టి కృషితో పండించిన పంటలు,కూరగాయలు, పాలు ఉత్పత్తులను పరిశీలించారు. అలాగే ఇక్కడ 'పాలకోవను' ఆన్‌లైన్‌లో క్రయవిక్రయాలను జరిపే విధానాన్ని పరిశీలించారు. అంతేకాక మహిళలు నిర్వహిస్తున్న ఆన్ లైన్ విధానం, ఫైళ్ళ నమోదును పరిశీలించారు.అలాగే గ్రామంలోని మహిళలు పాడి పరిశ్రమను ఎలా అభివృద్ధి చేస్తున్నారు. అనే అంశాన్ని బృందం పరిశీలించింది. వారు పాల సొసైటిని ఏర్పాటు చేసుకొని బ్యాంకుల ద్వారా పొందుతున్న రుణాలు, తిరిగి చెల్లిస్తున్న అంశాలను పరిశీలించిన కేంద్ర బృందం మహిళలను ప్రశంసించారు.


**రాష్ట్రంలో ఐదు: అందులో బొక్కసం పాళెం ఒకటి**

కేంద్ర ప్రభుత్వం మహిళా సంఘాల సారధ్యంలో నిర్వహిస్తున్న పంచాతీల్లో నిర్వహణకు సంబంధించి పంచాయితీరాజ్ శాఖ సర్వే జరిపింది. ఇందులో జాతీయ స్థాయిలో 40 పంచాయతీల్లో మహిళా సంఘాల తీరు అద్భుతంగా ఉందని గుర్తించింది.ఆంధ్ర ప్రదేశ్‌లో ఐదు పంచాయతీలను ఎంపిక చేయగా అందులో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని 'బొక్కసం పాళెం 'ఒకటిగా ఎంపిక చేసారు.ఈ సందర్భంగా కేంద్ర కమిటి ప్రతినిధి మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. చర్చా కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఈ గ్రామంలో మహిళలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఎలా సద్వినియోగం చేసుకున్నారనే అంశాన్ని వివరించారు. అ లాగే కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారికతకు ప్రవేశ పెడుతున్న పలు సంక్షేమ పథకాల గురించి కూడా కేంద్ర ప్రతినిధి బృందం వివరించింది. వాటిని సద్వినియోగం చేసుకొని నైపుణ్య రంగాల్లో రాణించాలని సూచించారు. ఒక మహిళ చదువుకుంటే ఆ ఇంట్లో కుటుంబసభ్యులతో పాటు గ్రామం ముందుకు పోతుందని కమిటి బృందం వివరించింది.కేంద్ర మంత్రిత్వశాఖకు నివేదిక అందిస్తామని వివరించారు.ఈ పరిశీలనలో సిఇఓ రవి కుమార్, ఎంపిడిఓ పెంచుల శాం, సహాయ ఎంపిడిఓ పద్మజ తదితరులు కేంద్ర బృందంతో పాల్గొన్నారు.

### సామాజిక మాధ్యమాల్లో

## వంటగ్యాస్‌పై అసత్య ప్రచారం

### - ఎస్పీ తుషార్ డూడి సీరియస్ వార్నింగ్




చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:
వంట గ్యాస్ కొరత ఏర్పడింది. ధరలు బారీగా పెరిగాయి అని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా నిరాధారమైన వార్తలు ప్రచారం అవుతుండటంపై ఎస్పీ తుషార్ డూడి సీరియస్ అయ్యారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా వంట గ్యాస్‌పై నిరాధారమైన ప్రచారాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం కొంత మంది ఆకతాయిలు సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ వంటగ్యాస్ సిలెండర్ల కొరత ఏర్పడిందని, అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారని నిరాధారమైన వార్తలను ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు కలిగంచడంతో పాటు సమాజంలో అపోహలు, అస్థిరతకు దారితీసే ప్రమాదం వుంటుందన్నారు. వాస్తవాలు నిర్ధారించుకోకుండా తప్పుడు సమాచారంను సోషల్ మీడియాలో పోస్టు చేయడం, షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం చట్టపరంగా నేరమన్నారు. అలాగే ప్రభుత్వం నిర్ధేశించిన ధర కంటే అధిక ధరలకు గ్యాస్ సిలెండర్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించడానికి ప్రయత్నించినా సంబంధిత వ్యక్తులపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### గ్యాస్ సరఫరాకు సంబంధించి

## వదంతులు నమ్మవద్దు

### జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు




తిరుపతి కలెక్టరేట్, మార్చి 12 ప్రభాతవార్త
ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరత విషయంలో ఎలాంటి వదంతులు నమ్మవద్దని జిల్లాలో తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల తో గ్యాస్ నిల్వల పై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సం బంధించిన గ్యాస్ నిల్వలు కొరతకు ఎలాంటి వదంతులు నమ్మవద్దని తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సరఫరా సజావుగా అందరికీ చేయడం జరుగుతుందని అన్నారు. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలను ఆదేశించారు. గృహ అవసరాలతో పాటు వసతి గృహాలకు తగినంత గ్యాస్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచలం రాజు,డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా సిఎం చంద్రబాబు

### ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్


కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న మత్స్యకార కుటుంబాలకు, చెరువు ఆయకట్టుసాగు రైతులకు సిఎం చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారని ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం మత్స్యశాఖ ద్వారా చెరువుల్లో చేపపిల్లల పెంపకాన్ని చేపపిల్లలు వదిలి ప్రారంభించారు. ఈ కార్యక్రమం మండలంలోని బంగానత్తం చెరువులో నిర్వహించారు. ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, మత్స్యశాఖ డిడి రవికుమార్ తదితరులు కార్యక్రమంను చేపటా ్టరు. ఈసందర్భంగా ప్రభుత్వవిప్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు కుప్పం ప్రాంత రైతుల కోసం 3700కోట్లు ఖర్చు చేసి కృష్ణాజలాలు తెచ్చి ఇక్కడి చెరువులు నింపుతున్నారన్నారు. ఇప్పటికే 150దాకా చెరువులు పూర్తిగా నిండాయన్నారు. చెరువుల్లో మత్స్యకారులు చేపల పెంపకం కోసం దాదాపు 73వేల చేపపిల్లలను ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. బంగానత్తం, గుల్లేపల్లి, వీరప్పనాయనిచెరువు, పరమసముద్రం, వరమలనాయనిచెరువు, సోగడబల్ల తదితర చెరువుల్లో చేప పిల్లల పెంపకం చేపట్టనున్నట్లు తెలిపారు. ఏటా మత్స్యకారులకు తీరప్రాంతాల్లో వేట నిషేధ సమయంలో ముందుగానే వారికి జీవనభృతిని సిఎం చంద్రబాబు కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం, కడ సభ్యుడు రామచంద్ర,క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ, సర్పంచులు రోహిత్ రవి, ధనశేఖర్, బంగానత్తం చెరువు ఆయకట్టు ఛైర్మన్‌బగ్గిడి వెంకటేష్, రైతులు పాల్గొనా న్నరు.

## 2కేజీల గంజాయి స్వాధీనం


### ముగ్గురు ఆరెస్టు



తొట్టంబేడు,మార్చి 12 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం మీదుగా చెన్నైకు గంజాయి విచ్చల విడిగా రవాణా అవుతుంది.ఈ సమస్యను తెలుసుకున్న పోలీసులు జిల్లా ఎస్పి ఆదేశాలతో నిఘా వేసారు. గురువారం ఓ వ్యక్తిని అదుపులో తీసుకొని 2కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆతనితో పాటు ఆతనికి సహాకరిస్తున్న మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లుగురువారం మీడియా సమావేశంలో డివైయస్‌పి నరసింహామూర్తి తెలిపారు. ఆయన అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.అరకు నుంచి కొందరు వ్యక్తులు గంజాయిని తమిళనాడుకు తరలిస్తున్నట్లు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదులందాయి.ఈ మేరకు జిల్లా ఎస్పి ఆదేశాలతో టూటౌన్ సిఐ నాగరాజు,ఎస్ఐ బాలకృష్ణా,వారి సిబ్బంది కలసి నిఘా పెట్టారు.ఈ నేపథ్యంలో ఓ కార్పొరేట్ ఆసుపత్రి వెనుక భాగంలో కొందరు వ్యక్తులు గూడుపుఠాని జరుపుతుండగా అనుమానంతో వారిని అదుపులో తీసుకోవటానికి ప్రయత్నించగా కొందరు పరుగులు తీసారు.ముగ్గురు నిందితులు పట్టుబడ్డారు.పట్టుబడిన వారి వివరాలను పరిశీలించగా శ్రీకాళహస్తి పట్టణం భాస్కరపేట ఏనుగుల గుంటకు చెందిన కోటంబేడి రాజా అనే రాజు,శ్రీకాళహస్తి మండలం నారాయణ పురం గ్రామానికి చెందిన టి.దుర్గా ప్రసాద్ వెంకటగిరి టౌన్ జగనన్న కాలనీకి చెందిన రెడ్డితలా వర్షిత్ అనే వర్షంలను ఆదుపులో తీసుకున్నట్లు వివరించారు. వీరు విశాఖ, అరకు నుంచి గంజాయిని తీసుకొని తమిళనాడులోని పార్టీలకు చేరవేస్తున్నట్లు తమ విచారణలో వెల్లడైందని డివైయస్‌పి నరసింహామూర్తి వివరించారు. ఇప్పటికే వీరిపై వెంకటగిరి, శ్రీకాళహస్తి, తొట్టంబేడు పోలీసు స్టేషన్లలో పలు కేసులు ఉన్నట్లు తేలిందని డివైయస్‌పి వివరించారు.వీరిలో కోటంబేడి రాజు అనే వ్యక్తి అరకు ప్రాంతం నుంచి గంజాయి తెచ్చి ఇతర నిందితులు దుర్గా ప్రసాద్, వర్షిత్‌ల సహాయంతో విక్రయించటం తమిళనాడుకు తరలించటం చేస్తున్నట్లు తెలిసిందన్నారు. వారిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు డివైయస్‌పి నరసింహామూర్తి వివరించారు.

## రోడ్లపై, కాలువల్లో చెత్త వేస్తే ఆన్‌లైన్ జరిమానా


### ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు - కమిషనర్ మౌర్య



తిరుపతి,మార్చి 12ప్రభాతవార్త:
స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా తిరుపతి నగరంలో కాలువల్లో, రోడ్లపైన చెత్త వేసే వారిని సిసి కెమెరాల ద్వారా గుర్తించి ఆన్లైన్ జరిమానాలు విధించనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య హెచ్చరించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా నగరంలోని ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల పనితీరును స్మార్ట్ సిటీ, కెల్ట్రాన్ సంస్థ, అప్కాన్స్ ప్రతినిధులతో కలసి గురువారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలోని 20కూడళ్లు, 111 ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కెమెరాలను ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తారని , సిసి టివి సర్వైవ్ లెన్స్ ద్వారా నగరంలోని 111ప్రాంతాల్లో సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. వీటి ద్వారా కాలువల్లో, రోడ్లపైన చెత్త వేసేవారిని గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా నగరంలో చెత్త కుప్పలు పడకుండా చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. నగరంలో ఉత్పత్తి అయ్యే భవన నిర్మాణ వ్యర్థాలు వేసిన వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని తెలిపారు. జూ పార్కు రోడ్డులోని 9 ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అడవి జంతువుల కదలికలు గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టే వీలుంటుందని తెలిపారు. అలాగే నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత కల్పించే వీలుంటుందని తెలిపారు. నగరంలోని 20 కూడళ్ళ వద్ద అడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. వీటి ద్వారా కూడళ్ళ వద్ద ట్రాఫిక్ తగ్గుతుందని తెలిపారు. అత్యవసర వాహనాలు అంబులెన్సు వంటివి త్వరగా వెళ్లేలా సమన్వయం చేసి, ప్రమాదాలను తగ్గించే వీలుంటుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వారికి ఈ చలాన్ ద్వారా ఆన్లైన్ జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ మౌర్య విజ్ఞప్తి చేశారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, ట్రాఫిక్ పోలీసులు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, కెల్ట్రాన్, అప్కాన్స్

## ప్రారంభమైన ఇంటర్ స్పాట్ వాల్యూయేషన్

### 24తో ముగియనున్న ఇంటర్ ప్రధాన పరీక్షలు
### ఏప్రిల్ రెండవ వారంలో ఫలితాల విడుదలకు కసరత్తు




తిరుపతి విద్య మార్చి 12 ప్రభాతవార్త.
జిల్లా వ్యాప్తంగా గత నెల 23 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు ఈనెల 24వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో ఓ వైపు పరీక్షల నిర్వహణ, మరో వైపు పూర్తైన పరీక్షల స్పాట్ వాల్యూయేషన్ ఇంటర్మీడియట్ అధికారులు శరవేగంగా కొనసాగిస్తున్నారు. వారం రోజుల నుంచి తిరుపతి జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షల స్పాట్ వాల్యూయేషన్ కొనసాగుతోంది. ఇంటర్ పరీక్షలు పూర్తి అయ్యేనాటి దాదాపు సగం సబ్జెక్టుల పరీక్షల వాల్యూయేషన్ పూర్తి చేయాలని అధికారులు కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. లాంగ్వేజ్కు సబ్జెక్టులకు సంబంధించి ప్రస్తుతం స్పాట్ కొనసాగుతున్నట్లు సమాచారం. ఎలాగైనా వచ్చేనెల మొదటి వారంలోపు స్పాట్ను పూర్తి చేసి ఏప్రిల్ రెండవ వారంలో లేదా మూడవ వారంలో ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

## మంత్రి నారా లోకేష్‌కు ఘనస్వాగతం



రేణిగుంట మార్చి 12 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు రేణిగుంట విమానాశ్రయంలో గురువారం ఘన స్వాగతం లభించింది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు విమానాశ్రయం నందు జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి ్ర, గ్రీనరీ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహా యాదవ్, తుడా డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహాచారి, నరేంద్ర, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి రోడ్డు మార్గంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు బయలుదేరి వెళ్లారు.

## పరీక్షలు మొదలుకాకముందే అడ్మిషన్ల వేట !

తిరుపతి విద్య మార్చి 12 ప్రభాతవార్త.
పదవ తరగతి పరీక్షలు ఇంకా ప్రారంభం కాలేదు. కానీ కొన్ని జూనియర్ కాలేజీలు మాత్రం అడ్మిషన్ల కోసం ముందుగానే వేట మొదలు పెట్టాయి. పరీక్షల ఫలితాలు రావడానికి ఇంకా నెలలు ఉన్నా విద్యార్థులు, తల్లిదండ్రులను టార్గెట్ చేస్తూ కాలేజీలు ప్రచారం చేస్తున్నాయి.విద్యార్థుల భవిష్యత్తు కంటే వ్యాపార ప్రయోజనాలే ముఖ్యమన్నట్టు వ్యవహరిస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫోన్ కాల్స్, బ్రోచర్లు, సోషల్ మీడియా ప్రకటనలతో కాలేజీలు అడ్మిషన్ల కోసం పోటీ పడుతున్నాయి. కొన్ని చోట్ల అయితే "ఇప్పుడే సీటు బుక్ చేసుకోండి" అంటూ ముందస్తు డిపాజిట్ కూడా తీసుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పదవ తరగతి పరీక్షలు కూడా పూర్తికాకముందే ఇలా అడ్మిషన్ల వేట మొదలుపెట్టడం విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చేస్తోందని విద్యావేత్తలు అంటున్నారు. విద్యార్థులు ఏ గ్రూప్ తీసుకోవాలి, ఏ కాలేజీ సరైనది అన్నది ఫలితాలు వచ్చిన తర్వాత నిర్ణయించుకోవాల్సిన విషయం. కానీ ముందుగానే ఒత్తిడి తెచ్చి అడ్మిషన్లు తీసుకోవడం తగదని వారు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి చర్యలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఈ పరిస్థితి మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.




**పరీక్షలకంటే ముందే అడ్మిషన్ల హడావిడి**

పదవ తరగతి పరీక్షలు ఇంకా ప్రారంభం కాలేదు. కానీ కొన్ని జూనియర్ కాలేజీలు మాత్రం అడ్మిషన్ల కోసం ఇప్పటినుంచే ప్రచారం మొదలుపెట్టాయి. విద్యార్థులు పరీక్షలు రాయకముందే కాలేజీల నుంచి ఫోన్ కాల్స్, మెసేజ్‌లు వస్తున్నాయని తల్లిదం డ్రులు చెబుతున్నారు. ఇప్పుడే అడ్మిషన్ తీసుకుంటే ప్రత్యేక రాయితీలు" అంటూ కాలేజీలు ప్రచారం చేస్తున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది.

**విద్యార్థులపై కాలేజీల టార్గెట్**

జూనియర్ కాలేజీలు విద్యార్థులను టార్గెట్ చేస్తూ మార్కెటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. హోర్డింగ్స్, బ్యానర్లు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా అడ్మిషన్ల కోసం ప్రచారం చేస్తున్నారు. కొంతమంది ప్రతినిధులు గ్రామాలు, పట్టణాల్లోకి వెళ్లి విద్యార్థులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. తల్లిదండ్రులను నేరుగా సంప్రదించి అడ్మిషన్లు తీసుకునే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి.దీంతో విద్యార్థులపై ముందుగానే ఒత్తిడి పెరుగుతోంది.

**విద్యను వ్యాపారంగా మార్చుతున్నారా?**

కొన్ని ప్రైవేట్ కాలేజీలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేశాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అడ్మిషన్ల కోసం భారీ ప్రచారం చేయడం సాధారణమైపోయింది. ర్యాంకులు, ఫలితాలు అంటూ పెద్ద పెద్ద ప్రకటనలు ఇస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కంటే కాలేజీలకు అడ్మిషన్ల సంఖ్య ముఖ్యమన్న భావన కనిపిస్తోంది. ఈ పరిస్థితిపై విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**తల్లిదండ్రుల్లో గందరగోళం**

ముందస్తు అడ్మిషన్ల ప్రచారం తల్లిదండ్రులను గందరగోళానికి గురిచేస్తోంది. పిల్లలు ఏ గ్రూప్ తీసుకోవాలి అన్నది ఇంకా నిర్ణయించలేదు. కానీ కాలేజీలు ముందుగానే సీట్లు బుక్ చేసుకోవాలని ఒత్తిడి తీసుకొస్తున్నాయి. కొందరు తల్లిదండ్రులు భయంతోనే అడ్మిషన్లు తీసుకుంటున్నారని చెబుతున్నారు. ఇది సరైన విధానం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**అధికారులు స్పందించాల్సిన అవసరం**

పరీక్షలు ప్రారంభం కాకముందే అడ్మిషన్ల మార్కెటింగ్ జరగడం పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడం సరైంది కాదని వారు అంటున్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు దీనిపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు. సరైన నియంత్రణ లేకపోతే ఈ పరిస్థితి మరింత పెరిగే ప్రమాదం ఉంది.

## రాయితీతో గడ్డి కత్తిరింపు యంత్రాలు పంపిణీ

బంగారుపాళ్యం, మార్చి 12 ప్రభాతవార్త:



స్థానిక పశువైద్య ఆసుపత్రి ఆవరణలో గురువారం సాయంత్రం పాడి రైతులకు రాయితీతో కూడిన గడ్డి కత్తిరింపు యంత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ విచ్చేసి రైతులకు ఈ యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాభై శాతం రాయితీతో ప్రభుత్వం పాడి రైతులకు గడ్డి కత్తిరింపు యంత్రాలను అందిస్తోందన్నారు. ఒకొక్క యంత్రం రూ.40,500 కాగా 50 శాతం రాయితీతో 20,250 రూపాయలకు పంపిణీ చేస్తున్నామన్నారు. మండల పరిధిలో 105 మంది పాడి రైతులకు ఈ యంత్రాలు అందిస్తున్నామన్నారు. పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ షేక్ హసీఫ్ మాట్లాడుతూ ఇంకను యంత్రాలు కావాల్సిన రైతులు రూ.20,250 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ఎన్పి ధరణి, జనార్ధన్‌గౌడ్, మాజీ ఎఎంసి ఛైర్మన్ జయచంద్రనాయుడు, సింగిల్‌విండో ఛైర్మన్ హేమచంద్రనాయుడు, రైతు సంఘ అధ్యక్షులు నేతాజీ నాయుడు, జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు కోకా ప్రకాష్‌నాయుడు, టిడిపి నాయకులు కోదండయాదవ్, మోహన్‌నాయుడు, రమేష్, బాలకృష్ణమనాయుడు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే ఇఫ్తార్ విందు

బంగారుపాళ్యం, మార్చి 12 ప్రభాతవార్త:



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం వున్న ముస్లీం సోదరులకు గురువారం సాయంత్రం పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే ముస్లీం మైనార్టీలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈ రంజాన్ మాసంలో శుఖసంతోషాలతో వుండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తువల్లీ నూర్‌భాషా, టిడిపి నాయకులు ధరణి, జనార్ధన్‌గౌడ్, కమలనాధరెడ్డి, రహ్మతుల్లాఖాన్, జాకీర్, లోకనాధంనాయుడు, ఫైరోజ్‌ఖాన్, నాసిర్‌ఖాన్, కోకా ప్రకాష్‌నాయుడు, రమేష్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ వేడుకలు

కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కుప్పంలో ఆ పార్టీ నేతలు ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్సీ భరత్ క్యాంప్ కార్యాలయంలో వైకాపా మండల అధ్యక్షుడు హెచ్ఎం మురుగేష్, మున్సిపల్ వైకాపా అధ్యక్షుడు హఫీజ్ తదితరులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. అంతకుముందు స్థానిక బస్టాండులో దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రా ష్ట్ర వన్నియకులక్షత్రియ విభాగం అధ్యక్షుడు హెచ్ఎం శ్రీను, కౌన్సిలర్లు మునిరాజు, మోహన్‌రాం,నాగరాజు, రాజ్‌కుమార్, విజయ్,జడ్పీటిసి కృష్ణమూర్తి, రాష్ట్ర నేత శ్రీనివాసమూర్తి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కుప్పంపార్కుకు రాజావారి పేరుపెట్టాలి - వాల్మీకి సంఘ నేతలు

కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త



కుప్పం పట్టణ నడిబొడ్డున్న కోట్ల విలువ చేసే స్థలాన్ని పార్కుకు కేటాయించిన కుప్పం మాజీ జమీ ందారు రాజా కెజెవి వెంకటపతి నాయనివారు పేరును పార్కుకు నామకరణం చేయాలని వాల్మీకి సంఘ నేతలు కోరారు. ఈమేరకు ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌లకు వినతిపత్రం అందించారు. పార్కులో ఉన్న రాజావారి విగ్రహ ంకు మరమ్మత్తులు చేయించి విగ్రహంకు నీడ, మెట్ల వసతి కల్పించాలన్నారు. అలాగే గేటు ఎదుట వాల్మీకి మహర్షి విగ్రహ ం ఏర్పాటుచేయాలన్నారు. పార్కులోపల కుప్పం సంస్థానం, చరిత్ర గురించి చిత్రాల ఏర్పాటుతో పాటు చరిత్ర గురించి తెలుగు, తమిళం, కన్నడ, ఆంగ్ల భాషల్లో డిస్‌ప్లే ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ బాబునాయుడు, కౌన్సిలర్లు జిమ్ దాము,సురేష్‌నాయుడు,నేతలుబేటప్పనాయుడు,ఎస్ఆర్‌చంద్ర,ప్రభాకర్, మునెప్ప, రాఘవ పాల్గొన్నారు.

## నేడు నాయనూరులో కేంద్ర బృందం పర్యటన

కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త

మండలంలోని నాయనూరు పంచాయతీలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ బృందం పర్యటించనుంది. నాయనూరు పంచాయతీ జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. ఏప్రిల్ నెలలో దేశ రాజధాని ఢిల్లీలో ఉత్తమ పంచాయతీ పురస్కారాన్ని అందించనున్నారు. ఈనేపథ్యంలో ఈ గ్రామ పంచాయతీలో ప్రజలకు కల్పిస్తున్న వసతులు, పథకాల అమలు తదితరాల గురించి కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించనుంది.

## బహుజనసేన నుంచి తొలగింపు

కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త

బహుజనసేన రాష్ట్ర వ్యవస్థాపకులు శ్రీచ ంధు ఆదేశాలతో శాంతిపురం మండలం బహుజనసేన అధ్యక్షుడిగా ఉన్న జయచంద్రను తొలగిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు బుర్రసతీష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అతనికి నేటినుంచి బహుజనసేనతో ఎలాంటి సంబంధం లేదన్నారు. అతను సంస్థకు విరుద్ధంగా పనిచేయడంతో తొలగించడం జరిగిందన్నారు. అతను ఎక్కడా బహుజనసేన పేరు వాడరాదని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు.

## ఎంపిడిఓచే పాఠశాల తనిఖీ

శాంతిపురం, మార్చి 12 ప్రభాతవార్త



మండలంలోని కర్లగట్ట పంచాయతీ ప్రీతి చామనూరు గ్రామంలోని ప్రైమరీ స్కూ ల్‌ను ఎంపిడిఓ పిఆర్ కుమార్ తనిఖీ చేశారు. కాగా పాఠశాలలో కొని న్ని రోజులుగా తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు గ్రామస్తులు ఎంపిడిఓకు వివరిం చారు. దీనిపై ఎంపిడిఓ స్పందించి కొత్త బోరు ఏర్పాటుకు, నూతన తరగతి గది నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. కార్యక్రమంలో వంశీ, అశ్విని, హెచ్ఎం అమృత, ఎస్ఎంసి ఛైర్మన్ గోవిందరాజులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వివాహిత ఆత్మహత్య

కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి లక్ష్మీపురం చెరువులో పడి ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి కుప్పం హెడ్‌కానిస్టేబుల్ చక్రపాణి తెలిపిన మేరకు వివరాలిలా.. లక్ష్మీపురంకు చెందిన అశ్విని (32)కు గతంలో కామసము ద్రంకు చెందిన సుబ్రమణ్యం గౌడతో వివాహం జరిగిందన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారన్నారు. కాగా గురువారం తన పుట్టింటికి వచ్చిన అశ్విని చెరువు వద్ద టువీలర్‌ను ఆపి చెరువులో పడి ఆత్మహత్య చేసుకుందన్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌పై విజయం

హెచ్.పి.వి. టీకాతోనే సాధ్యం



పులిచెర్ల, మార్చి 12 ప్రభాతవార్త

మహిళల్లో అధికంగా కనిపించే క్యాన్సర్లలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ఒకటని, దీనిపై విజయం సాధించాలంటే ప్రజల్లో అవగాహన పెంచడం మరియు హెచ్.పి.వి. టీకాతోనే సాధ్యమని పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్.పి.వి. టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా బాలికలు, వారి తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ క్యాన్సర్‌కు ప్రధాన కారణం హ్యూమన్ పాపిలోమా వైరస్ అని తెలిపారు. ఈ వైరస్ నుంచి రక్షణ పొందేందుకు టీకా అత్యంత ప్రభావ వంతమైనదని, ప్రభుత్వ మార్గనిర్దేశకాల ననుసరించి ప్రస్తుతం 14 సంవత్సరాలు పూర్తయి ఇంకా 15వ పుట్టినరోజు జరుపుకోని బాలికలకు ఈ టీకాను వేస్తున్నామని, దీని ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చునని తెలిపారు. హెచ్.పి.వి. టీకా సురక్షితమైనదని, తల్లిదండ్రులు తమ కుమార్తెల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఖరీదైన టీకాను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న విషయం గుర్తించి ముందుకువచ్చి బాలికలకు టీకా వేయించాలని విజ్ఞప్తి చేశారు. వ్యాక్సినేషన్ కొరకు వచ్చే తల్లిదండ్రులు బాలిక యెక్క అభా నెంబర్, ఆధార్, మొబైల్ నెంబర్ తీసుకొని రావాలని కోరారు. సమాజంలో అవగాహన పెంచడం ద్వారా మహిళలను ఈ ప్రమాదకర వ్యాధి నుండి రక్షించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ అపర్ణ,పబ్లిక్‌హెల్త్ నర్స్ శ్రీదేవి, ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తం మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాటరాయులు అరెస్ట్

## రూ.31 వేలు నగదు స్వాధీనం

వి.కోట, మార్చి 12 ప్రభాతవార్త:

వి.కోట మండల పరిధిలోని రాగిసముద్రం సమీపంలో బుధవారం అర్ధరాత్రి పేకాట శిబిరాలపై పోలీసులు దాడి చేశారు. వి కోట సీఐ ఆధ్వర్యంలో ఎస్సై షేక్షావలి సారథంలో పోలీసులు పేకాటరాయులను పట్టుకున్నారు. కేసు నమోదు చేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. 31550 రూపాయల నగదును జప్తు చేశారు.నిందితులు రామకుప్పం మండలం, కెంపసముద్రం గ్రామానికి చెందిన గంగాధర్, షేక్ మహమ్మద్ అలీ, సురేష్, సత్యనారాయణ, రమేష్, పి.ఎం.కె తాండాకు చెందిన సెంథిల్ నాయక్, చెంగారెడ్డి,రామకుప్పం కు చెందిన సర్పంచ్ మురళి తదితరులను అరెస్టు చేసినట్లు సిఐ సోమశేఖర్ రెడ్డి తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు వారి పరిధిలో జరిగే అసాంఘిక కార్యకలాపాల సమాచారం పోలీసులకు చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు .

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

– ట్రాన్స్‌కో చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.కృష్ణారెడ్డి



పెనుమూరు, మార్చి 12 ప్రభాతవార్త:

వినియోగదారులకు అంతరా యం లేకుండా నాణ్యమైన వి ద్యుత్ సరఫరా అందిం చాలని ట్రాన్స్‌కో చీఫ్ జనరల్ మేనే జర్ ఎం.కృష్ణారెడ్డి అన్నారు. పెనుమూరు మండలం మఠం పల్లి సబ్ స్టేషన్‌ను గురువారం ట్రాన్స్‌కో చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.కృష్ణారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని ట్రాన్స్‌కో సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ట్రాన్స్‌కో సిబ్బంది 24 గంటల పాటు వినియోగదారులు, రైతులకు అందుబాటులో వుండి మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలతో సిబ్బంది మర్యాదగా మెలగాలని, వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండి సంస్థకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అలాగే పాత బకాయిల వసూళ్ళలో నిర్లక్ష్యం వహించరాదని, పక్కాగా వసూళ్ళు చేయాలన్నారు. రానున్న వేసవిలో ఎక్కడా ఎలాంటి అంతరాయం లేకుండా పక్కాగా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. అలాగే స్వచ్ఛాంధ్రా కార్యక్రమంలో ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మహాభారత నాట్య కళాకారుడు మఠంపల్లి లక్ష్మీపతిని ఘనంగా సన్మానించి నగదు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఇఇ సురేష్‌కుమార్ బాబు, ఎడిలు శేషాద్రిరెడ్డి, రవి, రఫీ, పెనుమూరు ఎఇ తులసీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి త్వరలో స్వర్ణయుగం




– వైకాపా సమన్వయకర్త ఎంసి విజయానందరెడ్డి

చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:

రాష్ట్రానికి త్వరలో స్వర్ణ యుగం రానుందని చిత్తూరు నియోజకవర్గ వైకాపా సమన్వ యకర్త ఎంసి విజయానం దరెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు వైకాపా కార్యాలయంలో గురు వారం చిత్తూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఎంసి విజయానందరెడ్డి ఆధ్వర్యం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసి విజయానందరెడ్డి దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎంసి విజయానందరెడ్డి కేక్ కట్ చేసి వైకాపా నాయకులు, కార్యకర్తలకు అందజేశారు. గత వైకాపా ప్రభుత్వంలో సిఎంగా వున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి ఒక్క హామీని పక్కాగా అమలు చేసి అన్ని వర్గాల ప్రజల అభిమానం చురగొన్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా అన్ని హామీలు అమలు చేసినట్లు ప్రచారం చేసుకుంటోందన్నారు. మరో మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో మళ్ళీ వైఎస్ జగన్ పాలన రానుందని అప్పుడు రాష్ట్రం స్వర్ణయుగంలోకి వెళ్లనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు గాయత్రిదేవి, వైకాపా నాయకులు జ్ఞానజగదీష్, హరిణిరెడ్డి, రాహుల్‌రెడ్డి, విజయసింహారెడ్డి, లీనారెడ్డి, సూర్యప్రతాప్‌రెడ్డి, కెపి శ్రీధర్, ప్రకాష్‌బాబునాయుడు, అమరనాథరెడ్డి, రజనీకాంత్, కృష్ణారెడ్డి, మనోజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:

ముస్లీంల పవిత్రమాసం రంజాన్ నెల ఉపవాసాలు పురస్కరించుకుని శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో చిత్తూరు మిట్టూరు రెడ్డీస్‌కాలనీలో జిల్లా అగ్నిమాపక కార్యాలయం సమీపంలోని ఉర్దూ షాదీమహల్‌లో ఇఫ్తార్ విందు జరుగనుంది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉర్దూ షాదీమహల్‌లో రంజాన్ మాసంలో ఉపవాసంలో వున్న ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుతో పాటు చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, వక్ఫ్‌బోర్డు సభ్యులు, జిల్లా అధికారులు, ముస్లీం పెద్దలు పాల్గొంటారని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి చిన్నారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ప్రతి ఒక్కరికి అందుబాటులో డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్లు

– జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్

చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:

జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులకు అవసరమైన డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్లు అందుబాటులో వున్నాయని, డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్లపై వినియోగదారులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ పేర్కొన్నారు. జిల్లాకు ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధకారణంగా గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని, వినియోగదారులకు యధావిధిగా డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్ల సరఫరా జరుగుతుందన్నారు. గ్యాస్ కొరత వస్తుందనే ఉద్దేశంతో వినియోగదారులు వెంటవెంటనే ఆన్‌లైన్‌లో గ్యాస్ బుక్కింగ్ చేయడానికి వెబ్ పోర్టల్ అనుమతించదన్నారు. సింగిల్ సిలెండర్ వున్న వారికి 25 రోజుల వ్యవధి, డబుల్ సిలెండర్ వున్న వారికి 30 రోజుల వ్యవధిలో మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాల్సి వుంటుందన్నారు. జిల్లాలో గ్యాస్ సిలెండర్ల సరఫరాలో కొరత ఏర్పడుతుందని ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్యాస్ సిలెండర్ డెలవరీ చేసినపుడు వినియోగదారులు ఓటిపి ద్వారా ధృవీకరించాల్సి వుంటుందన్నారు. ఆసుపత్రులు, హాస్టల్స్, ప్రభుత్వ సేవలు, వెల్ఫేర్ సంస్థలు వంటి అత్యవసర రంగాలకు గ్యాస్ సరఫరా కొనసాగుతుందన్నారు. ఇప్పటి వరకు ఎవరైతే గ్యాస్ కనెక్షన్‌కు ఈకెవైసి చేయించుకోనివారు సత్వరం సంబంధిత గ్యాస్ ఏజెన్సీ వద్దకు వెళ్ళి ఈకెవైసి చేయించుకోవాలన్నారు.

## 150 ఏళ్ల నాటి భూములు ఆక్రమణ

వి.కోట, మార్చి 12, ప్రభాతవార్త



వి.కోట మండల పరిధిలోని తోటకనమ గ్రామ పంచా యతీలో దశాబ్దాలనాటి భూమీ లో పట్టపగలే ఆక్రమిస్తున్న సంఘటన గురువారం వెలుగు లోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే.. తోట కనుమ గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 344 సర్వే నంబర్లు 153 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో సుమారు ఐదు ఎకరాలు భూమిని కోట భూమిగా గుర్తిస్తూ ఎవరికి ఎటువంటి పట్టాలు మంజూరు చేయకుండా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం రిజర్వ్ చేసింది.పక్కనే దండి కుప్పం అనే గ్రామం ఉండేది కాలక్రమేనా గ్రామం అంతరించిపోవడంతో భూములు నిరుపయోగంగా మారాయి దీనిపై కన్నేసిన కొంతమంది నాయకులు పట్టపగలు జెసిబి యంత్రాలతో చదను చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.ఈ భూముల్లో పురాతన కాలం నాటి దద్దిలం ఆనవాలు స్పష్టంగా కనబడుతోంది.ఆక్రమణలు అత్యధికంగా జరుగుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు మంది పడుతున్నారు.ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన అధికారులు నాయకులకు తొత్తుగా మారడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూములను తక్షణమే ఆక్రమణలు కోరల నుండి రక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి కోట భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## 14న కొల్లాపూరమ్మ ఆలయంలో శ్రీనివాస కళ్యాణం

చిన్నగొట్టిగల్లు, మార్చి 12 ప్రభాతవార్త :

చిన్నగొట్టిగల్లు మండలం రంగన్నగారిగడ్డ గ్రామం శ్రీకొల్లా పురమ్మఆలయ ప్రాంగణంలో ఈనెల 14న శని వారం శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి తెలపారు టీటీడీ వేద పండితులు అర్చకులు తో సాయంత్రం ఐదు గంటలకు కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు కావున పరిసర ప్రాంతాల ప్రజలందరూ శ్రీనివాస కళ్యాణోత్సవానికి హాజరై శ్రీనివాస కృపకటాక్షాలు పొందాలని కోరారు ఈకళ్యాణంవలసరెడ్డికుటుంబసభ్యులైనసౌమ్య అక్షయ్ దంపతులు చే నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## రైతులకు యూరియా పంపిణీ

రామకుప్పం,మార్చి 12:ప్రభాతవార్త

మండల పరిధిలోని చల్దిగానిపల్లి గ్రామ సచివాలయంలో రైతులకు సబ్సిడీ ద్వారా కూటమి నేతలు గురువారం యూరియా పంపిణీ చేశారు. రైతులకు కావలసిన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ నగదును బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్ బాబు, మండల బీసీ సెల్ సురేష్ బాబు, ఉమాపతి,చంద్రశేఖర్, రమేష్ బాబు, అగ్రికల్చర్ అధికారి పల్లవి రైతుల పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

పలమనేరు, మార్చి 12, ప్రభాతవార్త:





వైసిపి ఆవిర్భావ దినోత్సవం గురు వారం పలమనేరులో ఆ పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఘనంగా జరుపు కున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పార్టీ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అవిర్భవించి 15 ఏళ్ళు పూర్తి అయి 16వ ఏట అడుగుపెట్టడంతో 16 కేజీల కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ తనయుడు జగ్‌మోహన్‌రెడ్డి సరిగ్గా 15 ఏళ్ళ క్రితం ఇడుపుల పాయలో తన తండ్రి సమాధి వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారని తెలిపారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించి 154 సీట్లతో అధికారం కైవశం చేసుకున్నారని వివరించారు. నవరత్నాల అమలుతో రికార్డు సృష్టించారని దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా వైఎస్ జగన్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల వెంటే ఉన్నారని పేర్కొన్నారు. త్వరలో వచ్చే మున్సిపల్, పంచాయితీ, కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని సూచించారు. నాయకులు వెంకటరెడ్డి, హేమంత్‌కుమార్‌రెడ్డి, బాలాజీనాయుడు,చెంగారెడ్డి,కమాల్‌బాషా, శ్యామ్, సోమచంద్రారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి పోస్టులకు ఇంటర్వ్యూలు

పలమనేరు, మార్చి 12 ప్రభాతవార్త:



పలమనేరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా వున్న అంగన్‌వాడి కార్యకర్తలు, హెల్పర్ల పోస్టులకు పలమనేరు ఆర్డీఓ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. పల మనేరు ప్రాజెక్టు పరిధిలో రెండు కార్యకర్తల పోస్టులకు, 58 హెల్పర్ల పోస్టులకు ఇంట ర్వ్యూలు జరిగాయి. అలాగే బైరెడ్డిపల్లె ప్రాజెక్టు పరిధిలో ఒక అంగన్‌వాడి కార్యకర్తల పోస్టుకు, 41 హెల్పర్ల పోస్టులకు ఇంటర్వూలు నిర్వహించారు. ఆర్డీఓ భవాని అధ్యక్షతన జిల్లా శిశు సంక్షేమశాఖ అభివృద్ధి అధికారి వెంకటేశ్వరి, చిత్తూరు ఎడిఎం అండ్‌హెచ్‌ఓవెంకటప్రసాద్, పలమనేరు సిడిపిఓ ఎం ఉమారాణి, బైరెడ్డిపల్లె సిడపిఓ అరుణశ్రీ తదితరులు హాజరయ్యారు.ఈ ఇంటర్వ్యూల్లో పలమనేరు ప్రాజెక్టు పరిధిలో హెల్పర్ పోస్టులకు 59 మంది, కార్యకర్తలపోస్టులకునలుగురు హాజరయ్యారు.అలాగే బైరెడ్డిపల్లె ప్రాజెక్టు పరిధిలో మొత్తం 58 మంది హాజరయ్యారు.

## అంగన్‌వాడీకేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి

కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రాలను స క్రమంగా నిర్వహించాలని రాష్ట్ర మొదలియార్ కార్పో రేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి సూచించారు. గురు వారం అడవిముల కలపల్లి గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తోందన్నారు. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారాన్ని వండి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో నేతలు బీరప్ప, వినోద్, చంద్ర, సూపర్‌వైజర్ జయంతి, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రశంసా పత్రాలు పంపిణీ - ఎమ్మెల్యే

కేవీబీ పురం, మార్చి 12 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కేవీబీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో సాధించిన ప్రతిభను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పంపిణీ చేశారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్ఎంఎంఎస్‌లో 3 విద్యార్థులు, రాష్ట్ర హిందీ కాంపిటీషన్ పోటీలకు 6 మంది, తిరుపతి ఐఐటీలో ముగ్గురు విద్యార్థులు వారి ప్రతిభను చూపడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు కూనాటి సురేష్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయ బృందంకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అభివృద్ధి అధికారిణి మాలతి, మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి, రవికుమార్, పీడీ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విభిన్న దివ్యాంగులు ఉచిత పరికరాల పంపిణీకి

### సర్టిఫికెట్ నమోదు చేసుకోవాలి - ఎమ్మెల్యే

**కేవీబీ పురం, మార్చి 12 ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విభిన్న దివ్యాంగుల వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం విభిన్న దివ్యాంగుల గల వారిని గుర్తించి వారికి అవసరమైన పరికరాలను అందజేయాలని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ యొక్క విభిన్న దివ్యాంగులకు అవసరాలకు గల పరికరాల పంపిణీ చాలా ఉపయోగకరమైందని, అలాగే విభిన్న దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా ఈ యొక్క పరికరాలు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. సదర మండల అధికారులు దివ్యాంగ పరికరాలు అర్హులుగా ఉన్నారని,వారిని గుర్తించి పూర్తి స్థాయిలో వారికి అందజేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంపీడీవో మాలతి, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీపతి, పీహెచ్‌సీ రామ్‌నాయక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేషన, ఆర్ఐలు శ్రీనివాస్, కరుణాకర్, సర్పంచ్‌బాలాజీ, నాయక్‌రాజు, మాజీ సర్పంచ్ సుదర్శన్ నాయుడు, శ్రీహరి యాదవ్, మాజీ మార్కెటింగ్ చైర్మన్ విజయకుమార్ నాయుడు, ఎస్సీ సెల్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపీపీ వెట్టి మని, మాజీ సర్పంచ్ భారతి, కరపారెడ్డి, చెంగారెడ్డి, శివరావు, శ్రీహరి యాదవ్, తలారి అయ్యప్ప, క్యాంప్ నిర్వాహకులు, వైద్య బృందం, మండల సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నాగలాపురం,మార్చి 12 ప్రభాతవార్త:** నాగలాపురం మండలంలో వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాగలాపురంలో గురువారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని టవర్ క్లాక్‌కూడలి వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు ఆధ్వర్యంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు కలసి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి కేక్‌కట్ చేసి వైసీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగలాపురం సర్పంచ్ సుధా చిన్నదొరై, మాజీ ఏఎంసీ చైర్మన్ మునిరత్నం, వైస్ ఎంపీపీ ఉదయరెడ్డి, దేశప్పన్, ప్రజాప్రతినిధులు, వైసీపీ సీనియర్‌నేతలు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే రైతన్నలకు అన్నదాత సుఖీభవ

### ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు చెక్కు పంపిణీ

**నాగలాపురం, మార్చి 12 ప్రభాతవార్త:** నాగలాపురం మండలం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సాయంత్రం 4 గంటలకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 3వ విడత రైతుల ఖాతాలో 6 వేలు చెక్కును రైతులకు సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారులు తెలిపారు. నాగలాపురం మండలంలోని రైతులు మొత్తం లబ్ధిదారులు 3,875 రూపాయలు, కోటి 55 లక్షలు చెక్కును అందజేయనున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు, కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారులు కోరారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



**సత్యవేడు, మార్చి 12 ప్రభాతవార్త:** సత్యవేడు మండలంలో వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు సుశీల్‌కుమార్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, బాలాజీరెడ్డి, సర్పంచ్ రమేష్, బొప్పన సోమశేఖర్‌రెడ్డి, మస్తానమ్మ, పళణి, తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంట్రపాకంలో ఘనంగా వైయస్సార్‌సిపి ఆవిర్భావ దినోత్సవం

తిరుపతిరూరల్, మార్చి12 ప్రభాతవార్త:



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం కుంట్రపాకంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి నేత కరమల్ల వల్లి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అంతకమునుపు వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా కరమల్ల వల్లి మాట్లాడుతూ పోరాటాల పటిమతో పుట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరణంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఆశయాలను, ఆలోచనలను ప్రజలకు తెలియజేసారు. కూటమిని ప్రభుత్వ జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టారు. ఈ కార్యక్రమంలో కుంట్రపాకం గ్రామ సర్పంచ్ శుభపద్మనాభరెడ్డి, గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రెండో రోజు ఢిల్లీ పర్యటన కొనసాగించిన శాప్ చైర్మన్ రవి నాయుడు

తిరుపతి క్రీడ, మార్చి 12, ప్రభాతవార్త



కేంద్ర క్రీడాశాఖ మంత్రి మనసుఖ్ మాండవ్యని, కేంద్ర పౌర విమాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగిలను శాప్ చైర్మన్ రవి నాయుడు కలిసారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న క్రీడల అభివృద్ధి పై సుదీర్ఘంగా చర్చించారు. ఖేల్లో ఇండియా ఇన్ఫ్రా కింద పలు క్రీడా ప్రాజెక్టులకు నిధులను మంజూరు చేయాలని రామ్మోహన్ నాయుడు, రవి నాయుడు అమలాపురం, ఏలూరు, తిరుపతి, విశాఖపట్నం, కుప్పం, కర్నూలు, విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాల్లో ప్రాజెక్టుల ప్రతిపాదనకు కోరారు. మొత్తం 53 ప్రాజెక్టులకు రూ.1106 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఆంధ్రప్రదేశ్‌లోని 28 జిల్లాల్లో ఆర్చరీ రేంజ్‌లు ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. మచిలీపట్నం, తిరుపతి, విశాఖపట్నం వద్ద ఋషికొండ బీచ్, సూర్యలంక బీచ్‌లలో వాటర్ స్పోర్ట్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. విశాఖపట్నంలో స్టేట్ లెవల్ పారా స్పోర్ట్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి మనసుఖ్ మాండవ్య ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించారు.శాప్ ఎండి భరణి పాల్గొన్నారు.

## పంచ గ్రంథాల రచన అభినందనీయం: ఆశీర్వచనం

శ్రీకాళహస్తి, మార్చి 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం ఆధ్యాత్మిక నిలయమని ఇక్కడ నుంచి ధూర్జటి కవి వచ్చారన్నారు. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి సంబంధించిన సమాచారాన్ని ఇక్కడి దివ్య క్షేత్రంలో నిగూఢంగా దాగి ఉన్న రహస్యాలను క్రోడీకరించి రచించిన 'శ్రీ జ్ఞానామృతం' రచయిత పి దొరస్వామి రెడ్డిని పీఠాధిపతి ఆశీర్వదించారు. స్వామి రెండు రోజుల పర్యటనకు వచ్చిన సందర్భంగా గంగా సదన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఈ జ్ఞానామృతంను ఆవిష్కరించారు. ఇందులో శ్రీకాళహస్తి మహాక్షేత్ర మమాత్మ్యం, మహాగణపతి పురాణం, భారతీయ సంస్కృతి సంప్రదాయం, శ్రీకాళహస్తి తాత్విక రహస్యం, జ్ఞానామృతం అను ఐదు గ్రంథాలను విధుశేఖర్ భారతీ స్వామి కి అందించారు.

## పదిలో మొదటి స్థానంలో నిలిస్తే రూ.5వేలు బహుమతి

శ్రీకాళహస్తి మార్చి 12 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ... పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5వేలు నగదు బహుమతి అందిస్తానని ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు ప్రకటించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కర్ పేట, పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న 65 మంది విద్యార్థులకు బుధవారం ఆయన పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... "పదవ తరగతి అనేది ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు. ప్రతి విద్యార్థి పట్టుదలతో, క్రమశిక్షణతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ ఉంటుంది, దానికి సరైన ప్రోత్సాహం తోడైతే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థులకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది." అన్నారు. సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తున్న డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు, ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థుల పట్ల తనకున్న మక్కువను మరోసారి చాటుకున్నారు.

## జగనన్న గుడి వద్ద వైకాపా సంబరాలు



తొట్టంబేడు మార్చి 12 ప్రభాతవార్త

వైయస్సార్ పార్టీ 16 సంవత్సరాల అడిగు పెట్టిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు కోగి ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా రాజీవ్ నగర్ జగనన్న గుడి దగ్గర 16 కేజీల కేక్ కటింగ్ కార్యక్రమానికి నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు కేక్ కటింగ్ లో పాల్గొని కేక్ ని కట్ చేసి వైయస్సార్ నాయకులు నడుమ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉన్నం వాసుదేవ నాయుడు మాట్లాడుతూనాడు వైయస్సార్ నేడు జగనన్న కష్ట కాలంలో దాడు లకు తట్టుకుని 30 ఏళ్లలో జరిగిన అభివృద్ధిని ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా జగనన్న చేసి చూపిం చారని, అదేవిధంగా జగనన్న తన తండ్రి జాడలో ప్రజల్లో గుండెల్లో శిరస్థాయిలో నిలిచిపోయారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, చింత రాజేంద్ర,వైస్ ఎంపీపీ గెరిటారెడ్డి,శ్రీరాముల్ రెడ్డి, గిరి రెడ్డి, భాస్కర్, గంగాధర్,ఉన్నం సునీల్, కె,నాగరాజు, వెంకట ముని చంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి సర్పంచ్ కృష్ణమూర్తి , ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం , మల్లి, ప్రకాష్, కే నాగరాజు, బోనుపల్లి రవీంద్ర నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు,బోనుపల్లినాగరాజు,కేఆనంద్‌పి.మంగపతి,డిసురేంద్ర ,వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభం



తొట్టంబేడు మార్చి 12 ప్రభాతవార్త

తొట్టంబేడు.. మండలంలోని తొట్టంబేడు పీహెచ్సీలో పి హెచ్ సీ డాక్టర్ సాయి పూజ 14 సంవత్సరాలు పైబడిన విద్యార్థినిలకు గురువారం వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ బాలికలకు తప్పకుండా ఈ వ్యాక్సిన్ను వేయించాలని విజ్ఞప్తి చేశారు. 14 ఏళ్ళు నిండిన బాలికలు క్యాన్సర్ బారిన పడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాక్సిన్ను ఉచితంగా అందిస్తున్నాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ నీరజ, పి హెచ్ ఎన్ సంపూర్ణమ్మ, సూపర్వైజర్ ధనమ్మ, ఏఎన్ఎం వరలక్ష్మి, సంధ్య, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లీ డర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఘన సన్మానం

శ్రీకాళహస్తి మార్చి 12 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలో 12వ అదనపు అడిషనల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జై సారథి, అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ ఏ కమల్ కుమార్లను నూతన బార్ అసోసియేషన్ తరపున గురువారం కోర్టు ఆవరణలో ఘనంగా సన్మానించారు. న్యాయవాది అంజూరు గిరిబాబు పర్యవేక్షణలో సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జి.గిరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున వీరి ఎంపిక మూడు సంవత్సరాల కాల వ్యవధి ఉంటుందని, వీరు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ ఎంపికపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, రాజేశ్వరరావు, సిరాజుద్దీన్, ప్రభాకర్ రెడ్డి, ఉదయ్ లు పాల్గొన్నారు.

## వడదెబ్బ మరణాలు నివారించండి

### -మండిపోతున్న ఎండలకు జాగ్రత్తలపై అవగాహన చేయాలని సిఎం నిర్దేశం

తిరుపతి,మార్చి 12ప్రభాతవార్త:



వేసవికాలం మొదట్లోనే మార్చి రెండవవారంలో తిరుపతి,చిత్తూరు జిల్లాల్లో ఎండలు మండిపో తు న్నాయి ఉదయం 8 గంటలకు ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి.దాదాపు 38 -40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇదే సమయంలో అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎండల తీవ్రతపై సమీక్షించారు. ఈ ఏడాదివడదెబ్బ **మరణాలు నివారించాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు.**వైద్యంలో మానవ కృత్రిమమేధ సాంకేతికతను(ఏఐ వినియోగాన్ని వాడుకోవాలని సూచించారు. అంతేగాక అత్యవసరంలో 108 అంబులెన్సులు వేగంగా చేరేలా చర్యలు చేపట్టాలని,ఉపాధి కూలీలు, పశువుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఈసారి వేసవి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న అంచనా నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్ర మత్తమైందని, వడగాలుల కారణంగా రాష్ట్రంలో ఒక్క మరణం కూడా సంభవించకూడదని ముఖ్యమంత్రి అధికారులకుగట్టిగా ఆదేశాలిచ్చారు. వైద్యారోగ్యం, వేసవి ప్రణాళికలపై గురువారం **సమీక్షించడం విశేషం.** వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని,ఎండల్లో పనిచేసే ఉపాధి హామీ కూలీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పశువుల కోసం నిర్మించిన నీటి తొట్టెలను నిరంతరం నీటితో నింపాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలవుతున్న పశు బీమా పథకాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు.తక్కువ ఖర్చుతో, సులభంగా తరలించగలిగే వైద్య పరికరాలను తయారు చేయాలని సూచించారు. మారుమూల ప్రాంతాలకు సైతం 108 అంబులెన్సులు వేగంగాచేరుకునేలారూట్‌ఆప్టిమైజేషన్ చేయాలని ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ హబ్ (ఆర్టీఐహెచ్) ద్వారా మరిన్ని ఆవిష్కరణలు చేసి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## కటాక్షమ్మ పాల్ రాజ్ ధర్మనిధి ఉపన్యాసం

యూనివర్సిటీ(తిరుపతి), మార్చి 12ప్రభాతవార్త:



పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ సి.వి.రామన్ బ్లాక్ ఇంజనీరింగ్ కాలేజ్ లో రెవరెండ్ స్వర్గీయ డాక్టర్ కటాక్షమ్మ పాల్ రాజ్ ధర్మనిధి ఉపన్యాసం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలుగుశాఖాధ్యక్షురాలుఆచార్య కొలకలూరి మధుజ్యోతి అధ్యక్షత వహించి సభను నడిపించారు. కటాక్షమ్మ పాల్ రాజ్ గారు ఏషియాలోనే మొట్టమొదటి మహిళా రెవరెండ్ అనీ, రెవరెండ్ కటాక్షమ్మ పాల్ రాజ్ గా మారిన వీరి పరిశ్రమను సభకు పరిచయం చేశారు. కటాక్షమ్మ పాల్ రాజ్ గారి కోరిక మేరకు స్త్రీలను ప్రధాన వక్తలుగా పిలిచి ప్రతియేటా తెలుగు అధ్యయన శాఖ నిర్వహిస్తుందనీ కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య సి. వాణి, ప్రధానవక్తగా గంగవరంశ్రీదేవిడాక్టర్‌బి.లక్షీ ్మ ప్రియ,డాక్టర్ డి. యు వశ్రీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వాగ్దేవి నర్సింగ్ కళాశాలలో



**తిరుపతిరూరల్, మార్చి 12ప్రభాతవార్త:**నర్సింగ్ వృత్తి ద్వారా సమాజానికి సేవ చేసే అవకాశం నర్సులకు లభిస్తుందని వాగ్దేవి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె. లావణ్య కుమారి తెలిపారు. తిరుపతిరూరల్ మల్లంగుంటలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లోవిద్యనభ్యసిస్తున్న బిఎస్‌సి నర్సింగ్ విద్యార్థుల ల్యాంప్ లైటింగ్, ప్రతిజ్ఞ స్వీకార కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంప్రదాయ దీపాన్ని వెలిగించి, విద్యార్థులకు నర్సింగ్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పిన్సిపాల్ కె. లావణ్య కుమారి మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి సమాజానికి అత్యంత కీలకమని, రోగులకు సేవ చేయడం ఒక పవిత్రమైన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోట భార్గవి, యం. గీత, టి. కీర్తి, జె. శివరంజని, సి. వనిత, బి. కల్పన, కె. పవిత్ర, జీఆర్ స్నేహా ప్రసన్న, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవాలి

రామచంద్రపురం, మార్చి 12ప్రభాతవార్త:

కిశోర బాలికలు, 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు వున్న ప్రతి బాలిక హెచ్పీవీ (యూమన్ ఫపిలోమా వైరస్) వ్యాక్సిన్ వేయించుకోవాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎన్ మురళీమోహన్ ( చిన్న బాబు ) కోరారు. గురువారం కమ్మపల్లి పీహెచ్సీలో రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ ఎన్ మురళీ మోహన్ ( చిన్న బాబు ) ఈ వ్యాక్సి నేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ క్యాన్సర్ ముందస్తు నివారణకు కేంద్ర ప్రభుత్వ చొరవతో మూడు నెలల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకోవడంతో జీవితాంతం గర్భస్థ క్యాన్సర్ నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మపల్లి పీహెచ్సీ డాక్టర్ చత్ర ప్రకాశ్ రెడ్డి, డాక్టర్ మురళీకృష్ణ వైద్య సిబ్బంది రమేష్ బాబు, ప్రమీల, సుబ్రహ్మణ్యం, పి జయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

పుత్తూరు(నగరి), మార్చి 12 ప్రభాతవార్త :



పట్టణంలో గురువారం మాజీ మంత్రి ఆర్.కె.రోజా నేతృత్వంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద ఆమె వైసిపి జెండా ఆవిష్కరించి, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను అనుగుణంగా వైసిపి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అనంతరం సాయిబాబా ఆలయం వద్ద సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిఎస్పీచే టకాపాయల దుకాణం తనిఖీ



కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త

గుడుపల్లె మండల ం బిజిగానిపల్లి వద ్దగల టపాకాయల దుకాణాన్ని కుప్పం డిఎస్పీ పార్థసారథి తనిఖీ చేశారు. ఈసందర్భంగా అక్కడ ఉన్న స్టాక్‌ను పరిశీలించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో రూరల్ సిఐ మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## పుల్లంపేటలో వైసిపి ఆవిర్భావ వేడుకలు



పుల్లంపేట, మార్చి 12 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన పుల్లంపేట లోని బైపాస్ రోడ్డు లో ఏర్పాటు చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్ర హం దగ్గర గురువారం పుల్లంపేట మండల వైయస్ఆర్ సి పి కన్వీనర్ సయ్యద్ ముస్టాక్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముస్టాక్ మాట్లాడుతూ వైఎస్ఆర్ సి పి పార్టీ స్థాపించి 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ నాయకులు అభిమానులు మధ్య దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి పూలమాలలు వేసిన అనంతరం స్వీట్లు పంచిపెట్టారు వైసిపి పార్టీ స్థాపించిన నాటి నుంచి తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టిన ధైర్యంతో పార్టీని ముందుకు తీసుకెళ్లిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ పార్టీని విజయపథంలో నడిపించేందుకు పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దార్ల రామనాథం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌తల్లెం సుధీర్ రెడ్డి మాజీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ముడగలం శ్రీనివాసులు మూగ వెంకట్ రెడ్డి సయ్యద్‌రిజ్వాన్‌మున్నారెహమాన్‌ఫర్హాన్‌బాలాజీసుబ్బరామయ్యముబారక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి విద్యార్థి ఒత్తిడిని జయించి పరీక్షలు రాయాలి...

పెనగలూరు మార్చి 12 ప్రభాతవార్త



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మం డలం ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండూరు నందు మార్చి 16 నుండి పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులతో ఆ స్కూల్ లోని పదవ తరగతి పిల్లలు మంచి ఉత్తీర్ణత సాధించడానికి జిల్లా కలెక్టర్ ఇంచార్జి అధికారులు గా మండల స్తాయి అధికారులను నియమించడం జరిగింది. ఇందులో భాగంగా గత 6 నెలలుగా ప్రతి వారంలో రెండు రోజులు పిల్లలు మరియు టీచర్స్ తో మాట్లాడుతూ వారికి అన్ని విషయాల గురించి వివరిస్తూ వారిలో వున్న లోపాలను సరిచేస్తూ మంచి ఫలితాలు సాధించే విధంగా వారిలో వున్న నైపుణ్యతను వివరిస్తూ వారిని ప్రోత్సహించడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు చివరగా ప్రధానోపాధ్యాయులు మరియు క్లాస్ టీచర్స్ తో కలిపి పిల్లలను పరీక్షలకు సంసిద్ధులను చేసి మంచి గ్రేడ్ సాధించాలని ప్రోత్సహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ ఏర్పాటు...




పెనగలూరు మార్చి 12 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ఈరోజు పెనగలూరు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు స్కూల్ పిల్లలకు వ్యవసాయంలో నేల యొక్క ప్రాముఖ్యత మరియు అందులో ఉండే పోషకాల ప్రాముఖ్యత వాటిని తెలుసుకొనుటకు భూసార పరీక్షలు ఎలా చేయాలి అనే విధానం గురించి వివరించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మరియు ఫార్మర్ వెల్ఫేర్ శాఖ ద్వారా సాయిల్ హెల్త్ ఫెర్టిలిటీ స్కీమ్ కింద ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశం స్కూల్ పిల్లలు కూడా వ్యవసాయం మరియు భూమి యొక్క ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాలి. అందులో ముఖ్యంగా భూమిలో ఉండే వివిధ రకాల పోషకాలు ఏముంటాయి, అవి మొక్కకు ఏ విధంగా సహాయపడతాయి. అ పోషకాలు ఏ నేలల్లో ఎంత పరిమాణంలో ఉంటాయో తెలుసుకొనేందుకు ఈ భూసార పరీక్షలు చే యాలి. అవి ఎలా చేయాలి, వాటి ఎలా విశ్లేషించాలి, విశ్లేషణ ఫలితాల ఆధారంగా రసాయనిక ఎరువులు ఎలా వాడాలి అని పిల్లలకు తెలియజేపితే వారు తెలుసుకొని వారి తల్లిదండ్రులకు చెబుతారు జెప్పి వ్యవసాయంలో భూసార పరీక్షల ఆధారంగా రసాయనిక ఎరువులు వాడి ఖర్చు తగ్గించుకొని దిగుబడి పెంచి , అదికంగా రసాయనిక ఎరువులు వాడి భూమి సారవంత కోల్పోకుండా చేయాలనేది అనేది కేంద్ర ప్రభుత్వం ఉద్దేశంమండల వ్యవసాయ అధికారులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## గంగమ్మ పొంగుబాలల్లో టిడిపి నేత పంతగాని....



రైల్వే కోడూరు మార్చి 12(ప్రభాతవార్త)

రైల్వే కోడూరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న బలి జపల్లి గంగమ్మ తల్లి పొంగుబాల కార్యక్రమంను ఘనంగా గురు వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి విభాగం సాంస్కృతిక విభాగం కళాశ్రీ పంతగాని నరసింహ ప్రసాద్ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ చల్లటి దీవెనలతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి ఏటా గంగమ్మ తల్లి పొంగుబాల కార్యక్రమంలో పాల్గొనడం ఆనవాయితీగా మారిందని కోడూరు ప్రజలు చల్లగా ఉండాలని అమ్మగారిని కోరినట్లు టిడిపి నేత పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి దినేష్, సామాజిక కార్యకర్త మందపాటి శంకరయ్య, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.


## హెచ్పీవీ వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితం




చిట్వేలి, మార్చి 12, ప్రభాతవార్త:

గర్భాశయ ముఖద్వారా (సర్వికల్ )క్యాన్సర్‌ను నిరోధించడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన హెచ్పీవీ వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమని పిహెచ్సి వైద్యులు శివప్రసాద్ గౌడ్ మరియు సల్మా అన్నారు. గురువారం 14 సంవత్సరాల వయస్సు గల బాలికల తల్లిదండ్రులకు ఈ వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 140 డోసులు అందుబాటులో ఉన్నాయని 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. మార్చి 13 శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. తమ గ్రామంలోని ఆరోగ్య కేంద్రం నందు ఏఎన్ఎం ద్వారా తమ పేరును నమోదు చేయించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు టీకా వేయించుకోవాలని తెలిపారు. దీనితో పాటు ప్రపంచ గ్లాకోమా వీక్ పురాష్కరించుకొని నేత్ర వైద్యధికారి పి ఓబులేసు కంటికి సంభందించిన రోగాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో ధనలక్ష్మి, పీహెచ్ఎన్ విజకుమారి, హెల్త్ సూపర్ వైశార్ రవిశంకర్, ఇస్మాయిల్ బాషా ఏం ఎల్ హెచ్ పిలు, ఆశలు, బాలికలు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దుదాం



**విజయపురం, మార్చి 12 ప్రభాతవార్త:** బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి పేర్కొన్నారు.గురువారం మండలం కేంద్రమైన విజయపురంఉన్నతపాఠశాలలోబాలికలకుసమావేశం నిర్వహించి బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. బాలికలు క్రీడలు, వ్యాసరచన నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలక్ష్మి, మురళి, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయ, పూర్ణి, విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజయపురం, మార్చి 12 ప్రభాతవార్త:



వైసీపీ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని విజయపురం, మాదవరం,పన్నూరువిద్యుత్‌సబ్‌స్టేషన్‌నాలుగురోడ్ల కూడలిలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు దివంగత వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించి కేక్ కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సోద రుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి, వైసీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి, పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌నాయుడు, వైసీపీ మండల ఉపాధ్యక్షుడు సతీష్‌యాదవ్, సర్పంచ్‌లు మమతా శ్రీరాము లురెడ్డి, సుబ్రహ్మణ్యం, విద్యా భాస్కర్‌రెడ్డి, సుధాకర్, బాబు, ముఖ్య నాయకులు జిల్లు దాసు, ప్రసన్న కుమార్, వెంకటేష్‌చెంచురాఘవరాజు,నాగరాజు,దిలీప్‌కుమార్, పాండియన్, కుప్పయ్య, కార్య కర్తలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో 44వ వార్షికోత్సవ పూజలు

విజయపురం, మార్చి 12 ప్రభాతవార్త: మండల కేంద్రమైన విజయపురం మిట్టూరులో వెలసిన శ్రీలక్ష్మి గణపతి ఆలయంలో రెండు రోజులు నిర్వహించిన 44వ వార్షికోత్సవ పూజలు గురువారం ముగిసింది. ఆలయంలో సహస్ర మోదుగా గణపతి హోమం, మహా పూర్ణాహుతి, కలశాభిషేకం, సర్వదర్శనం, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలయ పురోహితులు వందవాసి మహేష్‌శర్మ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# సాగు భూములకు రైతులకు పట్టాలు ఇవ్వాలి : ఎంపీపీ




బాలాయపల్లి, మార్చి 12 ప్రభాతవార్త: మండలంలో రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి తెలిపారు. బాలాయపల్లి స్త్రీ శక్తి భవనంలో మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. అన్ని శాఖల సమయంతో ఇప్పటివరకు జరిగిన, జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఇటీవల జరిగిన సమావేశంలో పేద రైతుల సాగు వ్యవసాయ భూములకు పట్టాలు ఇప్పిస్తామన్నారని, ఇంతవరకు ఇవ్వలేదని తహసిల్దార్ విజయలక్ష్మిని ప్రశ్నించారు. ఈ భూపంపిణీ కార్యక్రమంలో ఇస్తామని ఆమె అన్నారు. పెరిమిడి నుంచి వెంకటగిరికి రావాలంటే ప్రజలకు 300 రూపాయలు దాకా ఖర్చు అవుతుందని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు మేల్చూరు మీదుగా బాలాయపల్లికి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. జయంపు ఎస్సీ కాలనీలో ట్రాన్స్ఫార్మర్ చోరీకి గురైన నేటికీ ఏర్పాటు చేయలేదని ఏఈ ఏడుకొండలును ఎంపిపి ప్రశ్నించారు. దీంతో నిమ్మ తోటలు ఎండిపోతున్నాయన్నారు. పాపిరెడ్డిపల్లి నుంచి పొలాలలో నిడిగల్లుకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని, దీంతో విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని పిఆర్ఏఈ హేమంత్ ను ఆదేశించారు. వైద్యాధికారిణి లియోనా మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు బాలికలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందు జాగ్రత్త చర్యగా క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. బయట అధిక ధరలకు అమ్మే హెచ్.పి.వి వాక్సిన్ ఉచితంగా ఇచ్చి క్యాన్సర్ రహిత సమాజంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని తెలిపారు. మన్నూరు అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన బాధితులకు గృహం మంజూరు చేయాలని, ఆర్థికంగా ఆదుకోవాలని మండల వైస్ ఎంపీపీ బట్టేపాటి మురళీమోహన్ రెడ్డి తహసిల్దార్ విజయలక్ష్మి కోరారు. సర్పంచ్‌ల కాలం ముగియడంతో సర్పంచులు దట్టం అంజలి, మల్లెమాల గోపి కృష్ణారెడ్డి, బి.వెంకటసుబ్బయ్య, గాయత్రి, భారతి, సౌజన్యాలను ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో నారాయణలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి పంపిణీ



తడ, మార్చి 12 ప్రభాతవార్త : మండలం ఎన్ ఎమ్ కండ్రిగ గ్రామానికి చెందిన ఎన్నారై కామిరెడ్డి రమణారెడ్డి వారి తండ్రి కీర్తిశేషులు కామిరెడ్డి దశరథ రామిరెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. చిన్న మాంబట్టు మాజీ సర్పంచ్ వేనాటి రాజారెడ్డి, వేనాటి జనార్ధన్ రెడ్డి సూచనలు మేరకు మాంబట్టు హై స్కూల్ నందు విద్యను అభ్యసిస్తున్న 151 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ జామెంట్రీ బాక్స్, పెన్స్, అదేవిధంగా పదవ తరగతి విద్యార్థిలుకు పరీక్షా ప్యాడ్లు అందజేశారు. పంచాయతీ పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాల విద్యలుకు వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కామిరెడ్డి మోలిరెడ్డి, మెహన్ రావు, అంకయ్య, కోటయ్య, పెదరాయుడు, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గోకులకృష్ణ ఫార్మశి కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



సూళ్లూరుపేట, మార్చి 12 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ ఫార్మశి కళాశాలలో గురువారం క్యాప్లిన్ స్టెరెయిల్ లిమిటెడ్ కంపెనీ వారిచే ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు 60 మంది బిఫార్మశి విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు, ఎజిఎం బద్రినాథ్, డిప్యూటి మేనేజర్ సతీష్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ హెచ్ఆర్ త్యాగేష్‌లు తమ కంపెనీ ద్వారా ఉద్యోగులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు రాత పరీక్షలు నిర్వహించి అందులో అర్హత సాధించిన వారికి టెక్నికల్, హెచ్ఆర్ రౌండ్స్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో ఎంపికైన విద్యార్థులకు చెన్నై, గుమ్మిడిపూండి కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంగణ ఎంపికల్లో ఎంపికైన విద్యార్థులకు కళాశాల ఛైర్మన్ జి.బ్రహ్మయ్య అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మశి కళాశాల ప్రిన్సిపాల్ బాలగాని పవన్‌కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తడ, మార్చి 12 ప్రభాతవార్త: 'ఒకే జెండా ఒకే అజెండాతో పేద ప్రజల పక్షాన నిలబడేందుకు 15ఏళ్ల క్రితం యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది 16వ ఏటా అడుగుపెడుతున్న సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సూచనలతో మండల వైసీపీ కన్వీనర్ కెలివి ఆర్ముగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మారంరెడ్డి మునీష్‌రెడ్డి, తిరుమూరు రవిరెడ్డి, మురుగన్, రమేష్, చిన్నప్పన్ రమేష్, మునస్వామిరెడ్డి, రాజ్‌కుమార్, కామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వేనాటి బాలసుబ్రమణ్యంరెడ్డి, అనీష్, ప్రకాష్, సుందర్‌రెడ్డి, సుధాకర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సూళ్లూరుపేట, మార్చి 12 ప్రభాతవార్త: ప్రజలు మాదకద్రవ్యాల వినియోగం, వాటి విక్రయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అజయ్‌కుమార్ సూచించారు. గురువారం స్థానిక బస్టాండ్ ఆవరణలో గంజాయి వినియోగం, వాటి వలన వచ్చే అనర్థాలు, మహిళలపై జరిగే నేరాలు, శక్తియాప్ ఉపయోగం, ట్రాఫిక్ నిబంధనలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

సూళ్లూరుపేటలోని కొన్ని శిథిలావస్థలో ఉన్న ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య సహకారంతో శుభ్రం చేసి ప్రజలను అప్రమత్తం చేసే దిశగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ అజయ్‌కుమార్ కోరారు.

## బైక్ ప్రమాదాలకు నిలయంగా మారిన డాబాలు

దొరవారిసత్రం, మార్చి 12 ప్రభాతవార్త: మండలంలోని సుమారు 7 డాబాలు నేషనల్ హైవే పక్కనే ఉండడం డాబాలో నుంచి వాహనాలు ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి. అంతే కాకుండా మావుళ్ళపాడు, నెలబల్లి డాబాల వద్ద దుమ్ము రోడ్డు తెల్ల మార్జిన్ దాటుకొని పేరుకుపోవడంతో మోటార్ సైకిల్ జారిపడిపోతున్నారని దీనివలన తరుచుప్రమాదాలు జరుగుతున్నాయని మోటార్ సైకిల్ వాహనదారులు విజ్ఞప్తి చేశారు. ఇకనైనా టోల్ ప్లాజా అధికారులు, పోలీసు వారు తగు చర్యలు తీసుకొని ఈ ప్రమాదాలు అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**- జూనియర్ సివిల్ జడ్జ్ విష్ణువర్మ**



వెంకటగిరి, మార్చి 12 ప్రభాతవార్త: ఈ నెల 14వ తేదీ జరగబోవు లోక్ ఆదాలత్‌ను విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ తెలిపారు. బ్యాంకర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులతో కోర్టులో సమావేశం నిర్వహించారు. 14వ తేదీ లోక్ అదాలత్‌తో 5వేల కేసులు రాజీ చేయడమే లక్ష్యమని చెప్పారు. బ్యాంకుల్లో ఉన్న పెండింగ్ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించాలని సూచిం చారు. అందరూ లక్ష్యాన్ని అధిగమించాలని తెలిపారు. కేసులు ఉన్నవారు స్వయంగా రాజి పడాలని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు తమ సంస్థకు అవసరం లేదు

**- తహశీల్దార్‌కు కెన్సెస్ ప్రతినిధి ప్రభాకర్‌రెడ్డి వినతి**




వాకాడు, మార్చి 12 ప్రభాతవార్త: మండలంలోని అందలమాల, పాతేటిపాలెం, వాగర్రు, బూడిదలవాగ, జమీన్ కొత్తపాలెం, వాలమేడు, నామకాడు బిట్ 1 గ్రామాల పరిధిలోని కెన్సెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారికి 938.27 ఎకరాల్లో పట్టా భూమిలో కాకుండా మిగిలిన ప్రభుత్వ భూమి కేటాయించిన ఉన్న ప్రభుత్వ భూములు అసైన్మెంట్ సిజెఎఫ్ఎస్ భూములు తమ సంస్థకు అవసరం లేదని వాకాడు తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్‌కు తెలియజేయడం జరిగిందని కెన్సెస్ ఇఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం 2025-2029 ఇండస్ట్రియల్ పాలసీ మేరకు కెన్సెస్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడానికి శ్రీ సిటీ ప్రైవేట్ లిమిటెడ్ వారితో టెక్నికల్ కొలాబిరేషన్ చేసుకుని ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడానికి ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను 780 కోట్ల రూపాయిలతో అభివృద్ధి చేసి 5 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 2025 నవంబర్ 14, 15వ తేదీలో విశాఖపట్నంలో జరిగిన 30వ పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సదస్సులో తమ ఇండస్ట్రియల్ పార్క్‌లో ఎలక్ట్రికల్ వెహికల్స్ మారిటోరియం ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెస్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకున్నామన్నారు. అనంతరం తమ పట్టా భూములకు సంబంధించిన రికార్డులు సరిచేసుకోవడానికి కలెక్టర్‌ను సంప్రదించామని తమ పట్టాభూముల మధ్యలో ఉన్న అసైన్మెంట్, సిజెఎస్ఎఫ్ ఇతర ప్రభుత్వ భూములు తమ ప్రభుత్వంకు అవసరం లేదని తెలియ జేసామన్నారు. ఆ భూములకు సంబంధించిన లబ్ధిదారులకు అప్పగించుటకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, ఆ భూములు తమ స్వాధీనంలో లేదని తెలియజేసామన్నారు. ప్రభుత్వం అందజేసే పరిహారం లబ్ధిదారులు పొందడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదని ఆయన తహశీల్దార్‌కు వివరించారు.

## చంద్రబాబుకు ఘన స్వాగతం పలకండి



నాయుడుపేట, మార్చి 12 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం సారథ్యంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బిరదవాడ వద్ద ఉన్న టిడ్కో గృహాల ప్రారంభోత్సవంతో పాటు సీఎస్ తేజ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీ రామారావు విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఏఎల్‌సీఎం క్రీడామైదానంలో జరిగే బహిరంగ సభ, రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు నెలవల సుబ్రమణ్యం వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలుగా సమిష్టిగా కృషిచేసిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులతో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

## లగేజి కౌంటర్ తనిఖీ



తిరుమల, మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి: లగేజీ డిపాజిట్, తిరిగి ఇచ్చే కేంద్రాల్లో సిబ్బంది భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించాలని టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర అధికారులను ఆదేశించారు. అలిపిరి వద్ద ఉన్న లగేజి డిపాజిట్ కౌంటర్ పనితీరును గురువారం ఉదయం టిటిడి సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, అలిపిరి ఎవిఎస్ఓ రమేశ్‌కృష్ణతో కలసి ఈఓ ముద్దాడ రవిచంద్ర తనిఖీ చేశారు.

## కుటుంబ సభ్యులు గొడవలపై కేసు నమోదు

వాకాడు, మార్చి 12 ప్రభాతవార్త: మండలం పూడి రాయిదొరువు పంచాయతీ పరిధిలోని చినతోట గ్రామంలో కుటుంబ సభ్యులు గొడవల ఫిర్యాదు పై వాకాడు ఎస్ఐ నిఖిల్ కేసు నమోదు చేశారు. గురువారం చినతోటలోని కుటుంబ సభ్యులు ఇరువురి మధ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. శేఖర్ అనే వ్యక్తి ఐపి పెట్టడంతో సొంత మామ బాకీ కోసం వెళ్లి గొడవ చేసినట్లు ఇరువురి మధ్య గొడవ జరిగిందని ఇద్దరి మధ్య కేసు నమోదు చేశామని తెలిపారు. ఎస్ఐ నిఖిల్ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా గాలి జగదీశ్ జన్మదిన వేడుకలు



పుత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త : దివంగత గాలి ముద్దుకృష్ణమ నాయుడు తనయుడు, జిఎంకె ట్రస్ట్ అధినేత గాలి జగదీశ్ జన్మదిన వేడుకలను పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గాలి జగదీశ్ యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వా స్పత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్‌లు అందించారు. అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం పట్టణంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పుట్టిన రోజున ఆడంబరాలకు పోకుండా పేదలకు సేవా కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యంతో రోగులకు పౌష్టికాహార పంపిణీ, అన్నదానం చేశామని గాలి జగదీశ్ యువసేన సభ్యులు కె.కిరణ్‌చౌదరి, విజయ్‌శేఖర్‌నాయుడు తెలిపారు. నిరాడంబరతను కోరుకునే తమ నాయకుడి నాయకత్వంలో త్వరలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యువ సేన కార్యకర్తలు, గాలి జగదీశ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'మన ప్రాంతం-మన సమస్య' కార్యక్రమానికి శ్రీకారం

**-ప్రజలతో మమేకమైన పోలీసులు**

తిరుపతిరూరల్, మార్చి12 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు 'మన ప్రాంతం - మన సమస్య' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుపతిరూరల్ పోలీసులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేరూరు పంచాయతీ హరిపురం కాలనీలో గ్రామసభ నిర్వహించి, స్థానిక ప్రజలతో పోలీసులు సమావేశమయ్యారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు స్వయంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించగల అంశాలపై అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు. అలాగే సమాజంలో పెరుగుతున్న నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా స్నాచింగ్ ఘటనలు, మహిళల భద్రత, ఈవ్ టీజింగ్, ఫోక్స్ చట్టం కింద బాలలపై జరిగే నేరాలకు విధించే కఠిన శిక్షల గురించి వివరించారు. ఎలాంటి అనుమానస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీసు-ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంపొందిస్తూ శాంతి భద్రతలను కాపాడటానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ మద్దయ్యఆచారి, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్



తిరుపతి, మార్చి 12ప్రభాతవార్త:తిరుపతి కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర గురువారం ఆవిష్కరించారు. మార్చి 17 నుండి 25వ తేదీ వరకు కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించను న్నట్లు తెలిపారు. 16న అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవు తాయని చెప్పారు. అలాగే, మార్చి 19న ఉగాది ఆస్థానం, మార్చి 27 నుండి 29వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, మార్చి 30 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు తెప్పోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈఓ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ నాగరత్న, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## వైయస్సార్‌సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తిరుపతిరూరల్, మార్చి 12 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం దుర్గసముద్రం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యువనేత చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి పార్టీ జెండాను ఎగురవేసి, భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ స్థాపన నుంచి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని, ఆయన తనయుడు వైయస్.జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం, అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ పార్టీ ముందుకు సాగుతుందని వివరించారు. ఈ సందర్భంగా చంద్రగిరి వైసిపి సమన్వయకర్త మోహిత్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. జగనన్న ప్రభుత్వం మళ్లీ రావాలని...చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలి అంటూ గ్రామ ప్రజలు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి, దుర్గసముద్రం మిట్టపల్లి ప్రసాదరెడ్డి, ఉపసర్పంచ్ చిరంజీవి, కరిమల్ల వల్లి, అవిలాల సర్పంచ్ చెందిలి వెంకటరమణ, తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## సమన్వయంతో పనిచేద్దాం : మున్సిపల్ కమిషనర్




సూళ్లూరుపేట, మార్చి 12 ప్రభాతవార్త: స్వచ్ఛ సర్వేక్షణ్ 2026లో సూళ్లూరుపేట మున్సిపాలిటీకి మెరుగైన ర్యాంకింగ్ సాధించేందుకు మున్సిపాలిటీలోని ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేద్దామని కమిషనర్ కె.చిన్నయ్య సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందానికి సామర్థ్య అభివృద్ధి, నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌లో భాగస్వామి అయిన ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఓ నారాయణరెడ్డి, ఆర్ఐ రమేష్, శానిటరి ఇన్‌స్పెక్టర్ శంకర్, ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థకు చెందిన రిసోర్స్ పర్సన్ తిరుపతిరావు, జయ మాధురిమ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే నెలవల



సూళ్లూరుపేట, మార్చి 12 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు గురువారం రేణిగుంట విమానాశ్రయంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను ఆయనకు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆమె నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు.

## నల్లజాం కుటుంబీకులను పరామర్శించిన కామిరెడ్డి



పెళ్లకూరు, మార్చి 12 ప్రభాతవార్త: పెళ్ళకురు మండలంలోని రావులపాడు గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నలజాం వెంకయ్య ఫిబ్రవరి నెల 28న మృతి చెందగా గురువారం రావులపాడులోని వారి స్వగ్రామంలో జరిగిన ఉత్తర క్రియలు కార్యక్రమానికి వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కామిరెడ్డి సత్య నారాయణ రెడ్డి, గెంజి. మాతయ్య, గెంజి మస్తానయ్య, పెళ్లకూరు మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిలిమేటి మురళి, వైఎస్ఆర్సిపి పెళ్లకూరు మండలం గెంజి దయా కృష్ణ, అక్కుపల్లి. వెంకటరమణయ్య పెళ్లకూరు వెంకట రమణయ్య, పెళ్లకూరు గోపి కృష్ణ, పేరంబాకు సుబ్రహ్మణ్యం, హాజరయ్యారు. స్వర్గీయ వెంకయ్య చిత్రపటానికి పుష్పాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే వైసిపి ఆవిర్భావం

**- నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పలత**



వెంకటగిరి, మార్చి 12 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని జగన్ మోహన్‌రెడ్డి స్థాపించారని ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పలత తెలిపారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు నాయకులకు జగన్మోహన్‌రెడ్డి ఎప్పుడు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, కౌన్సిలర్లు నారాయణ, ధనియాల రాధా, పూజారి లక్ష్మి, కళ్యాణి, శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, నాయకులు దశరథ రామ్ రెడ్డి, నాగయ్య, సిపిఎల్ నరసింహారావు, రాజారెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే కురుగొండ్ల



వెంకటగిరి, మార్చి 12 ప్రభాతవార్త : సీఎం సహాయనిది పేదలకు ఒక వరం అని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలో నివాస గృహంలో పేదలకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. సీఎం సహాయ నిధి నిధులను గత ప్రభుత్వం ఎవరికి ఇవ్వలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసుపత్రిలో చికిత్స పొంది బిల్లులు పెట్టిన వారందరికీ చెక్కులను ఇస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఏ ఆపద వచ్చినా అండగా అంతా మని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పొనుకోటి విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ జడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌లో కలిసిన ఎమ్మెల్సీ బల్లి



వెంకటగిరి, మార్చి 12 ప్రభాతవార్త: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి ఎమ్మెల్సీ ఘనంగా స్వాగతం పలికారు. పలు అంశాలపై మంత్రితో ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి చర్చించారు.

## వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



నాయుడుపేట, మార్చి 12 ప్రభాతవార్త : నాయుడుపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అధ్యక్షతన నిర్వహించారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాని ఆవిష్కరించి భారీ కేక్‌ను కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. మొదటిగా బస్టాండ్ ప్రాంతంలోని దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజల బాగు కొరకు 15 ఏళ్ల క్రితం జీవంగత మహానేత రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం వైయస్ జగన్మోహన్‌రెడ్డి వైసీపీ పార్టీని ఆవిర్భావం చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. గతంలో గుంతలు పడిన రోడ్ల సెల్ఫీలు తీయడం కాదు.. నేరుగా స్వర్ణముఖి నదిలోకి వెళ్లి అక్రమంగా ఇసుక తరలించిన గుంతలను సెల్ఫీలుగా చిత్రీకరించి ప్రజల ముందు పెడతానన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరుగుతున్న ప్రతి చర్యను ప్రజలు గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంబిరెడ్డి మన్రెడ్డి కామిరెడ్డి రాజరెడ్డి మాజీ ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, మండల అధ్యక్షులు ఓట్టూరు కిషోర్ యాదవ్, కటకం దీపిక, న్యాయవాదులు చదలావాడు కుమార్, బైన మల్లికార్జున్‌రెడ్డి, కటకం జయరామయ్య, సాయిరెడ్డి, పిల్లాసి మనీ భాను, పాలేటి నాగార్జున, రత్నశ్రీ, షబ్బీర్, లక్ష్మినారాయణ, తదితరులు ఉన్నారు.

## ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

నాయుడుపేట, మార్చ్ 12 ప్రభాతవార్త: చిల్లకూరు మండలం తూర్పు కనుపూరులో జరిగే శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ జాతర సందర్భంగా నాయుడుపేటలోని కోట, వాకాడు ఆర్టీసీ బస్టాండ్ నందు హేము ట్రావెల్స్ అధినేత హేమంత్ జాతరకు వెళ్లే ప్రయాణికులకు సుమారు 500 మజ్జిగ ప్యాకెట్లును పంపిణీ చేశారు. మజ్జిగ పంపిణీ చేసిన హేము ట్రావెల్స్ అధినేతకు ఆర్టీసీ ఉద్యోగస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి డిపో మేనేజర్ రామకృష్ణ, వాకాడు డిపో ఎడిసి చంద్రయ్య, ఏబి రెడ్డి, ఎస్ఎల్వి ట్రావెల్స్ సుబ్రమణ్యం, శ్రీ బాలాజీ స్కూటర్ స్టాండ్ సురేష్, ఖాసిం, ఆర్టీసీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

Roc. No.31/2026/F1 Date:12.03.2026

**OFFICE OF THE PALAMANER MUNICIPALITY, Chittoor Dist**

**NOTICE INVITING EXPRESSION OF INTEREST**

Sealed expression of Interest is Invited form the experienced and Interested Agencies for Processing of Municipal Solid Waste i.e., Processing of Wet Waste into Compost and Processing of Dry Waste. The detailed Proposal is requested for the following item of work.

**1. Processing of Wet Waste to Compost 2. Processing of Dry Waste**

**Last date for submission of applocation 21.03.2026 i.e Saturday by 5.00pm**

The Commissioner, Palamaner Municipality reserves all rights to cancel, reject or postpone or fixup any special conditions for all the applications without assigning any reasons or these of .

**CONDITIONS:** 1.Conditions fo **EOI** should be accepted. 2. Experience agencies in similar nature of works shall only be considered. 3. Consultant should be empanelled in any dept in any stage. 4. The processing shall be done as per the **SWM** Rules, **APPCB** guidelines and norms or any other Rules and guidelines of State and Central Government.5. Commissioner, Palamaner Municipality and Municipal Council/ Special Officer has all powers to accept or reject the sealed tenders without intimating the reasons thereof. 6. The rate quoted by the consultants shall be in Rupees of Per Metric Ton of the Solid Waste. 7. This **EOI** is on temporary basis, for the purpose of Swachh Survekshan 2025-26. 8. Any other details contact on Engineering section Palamaner Munucipality in working hours.

Contact Mobile No : **Commissioner ( 9949887727) Municipal Engineer (9494367007)**
**Commissioner, Palamaner Municipality**